# Official Spokesperson's response to media queries about an Indian baby in foster care in Germany

November 25, 2022

# ఒక భారతీయ శిశువు జర్మనీలోని సంరక్షణ కేంద్రంలో ఉండటంపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

నవంబర్ 25, 2022

ఒక భారతీయ శిశువు జర్మనీలోని సంరక్షణ కేంద్రంలో ఉండటంపై మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:

"ప్రస్తుతం జర్మనీలోని సంరక్షణ కేంద్రంలో ఒక భారతీయ శిశువు ఉన్న కేసు చాలా సున్నితమైన, న్యాయ పరిధిలో ఉన్న అంశం.

ఈ విషయంలో జోక్యం చేసుకున్న భారత ప్రభుత్వం 2021 సెప్టెంబర్ మొదలుకుని దాదాపు ఏడాది కాలంగా జర్మనీ అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది.

కేసుకు సంబంధించిన సున్నితమైన పరిస్థితులు మరియు గోప్యతా అంశాలను దృష్టిలో ఉంచుకుని మేము వ్యవహరిస్తున్నాము

ఆ కుటుంబానికి దౌత్యపరంగా అవసరమైన సహాయాన్ని బెర్లిన్‌లోని భారతీయ రాయబార కార్యాలయం అందిస్తోంది. అలాగే న్యాయ విచారణ సత్వరం ముగియగలదన్న ఆశాభావంతో జర్మనీ అధికారులతో కూడా సంప్రదింపులు జరుపుతోంది.

శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు, తన హక్కులను కాపాడేందుకు అన్ని చర్యలూ తీసుకోబడుతున్నాయి."

న్యూఢిల్లీ
నవంబర్ 25, 2022

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.